అరసవిల్లి ఇఒగా రమేష్‌బాబు బాధ్యతల స్వీకరణ

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారిగా ద్వారపురెడ్డి లక్ష్మీ వెంకట రమేష్‌బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో తూర్పుగోదావరి జిల్లా అన్నవరం ఆలయ ఎఇఒగా పనిచేసి ఉద్యోగోన్నతిపై అరసవల్లి ఆలయ ఇఒగా వచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆలయ సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారి సేవల్లో పాల్గొన్న ఆయనకు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో అరసవల్లి ఆదిత్యుని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విధుల్లో చేరిన వారం రోజుల్లోనే రథసప్తమి వేడుకలు జరగనున్నాయని, అందరినీ సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు.

నోటిఫికేషన్‌పై నిట్టూర్పు

- పోస్టుల సంఖ్యపై నిరుద్యోగుల భారీగా ఆశలు
- 101 ఖాళీలే ఉన్నాయన్న వార్తలతో నిరాశ
- ఎస్‌జిటి పోస్టులు 14 మాత్రమే ఉండడంపై తీవ్ర అసంతృప్తి
- సన్నద్ధమయ్యేందుకు సమయం చాలదని అభ్యర్థుల ఆవేదన

ప్రభుత్వం డిఎస్‌సి నోటిఫికేషన్‌ను వెలువరించినా నిరుద్యోగ అభ్యర్థుల్లో ఆనందం లేకుండా పోయింది. జిల్లాలో భారీగా ఖాళీలు ఉంటాయని ఆశించిన నిరుద్యోగులకు 101 పోస్టులు మాత్రమే ఉండడంతో నిట్టూరుస్తున్నారు. ఇప్పటివరకు కనీసం అటువంటి ప్రకటనే లేని సమయంలో ఆ పోస్టులతోనైనా ప్రకటన వచ్చినా, పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు తగినంత సమయం లేకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు టెట్ పరీక్షకూ కొంత సిద్ధమవుతుండడంతో, వారికీ సాధన సాగించడానికి తగినంత సమయం లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, జి.సిగడాం

శ్రీకాకుళంలోని ఒక కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

డిఎస్‌సిపై నిరుద్యోగ అభ్యర్థులు పెట్టుకున్న ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. ఐదారేళ్లుగా పోస్టులు భర్తీ కాకపోవడంతో భారీగానే ఖాళీలు ఉంటాయని నిరుద్యోగులు ఆశించారు. డిఎస్‌సిలో ఖాళీగా ఉన్న 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలంటూ మరోవైపు విద్యార్థి, యువజన సంఘాలూ ఆందోళనలు చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మెగా డిఎస్‌సి ఉంటుందని అభ్యర్థులు భావించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పంపిన వివరాల్లో జిల్లాలో 712 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో 527 ఖాళీలు ఉన్నట్లు పొందుపరిచారు. అందులో ఎస్‌జిటి 341 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 106, భాషా పండితులు 42 పోస్టులు ఇలా రకరకాల కేటగిరీలతో పాటు పలు యాజమాన్యాల కింద నడుస్తున్న పాఠశాలల్లో ఖాళీల వివరాలనూ పొందుపరిచారు. తీరా చూస్తే విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈనెల ఏడో తేదీన 6,100 పోస్టులతో వెలువరించిన డిఎస్‌సి ప్రకటనలో జిల్లాకు సంబంధించి 101 పోస్టులే ఉన్నట్లు తెలిసింది. దీంతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఎస్‌జిటి పోస్టులు 14 మాత్రమే ఉండడంతో, ఆ పోస్టులకు పోటీ పడుతున్న అభ్యర్థులు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. జిల్లాలో 3, 4, 5 తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో ఎస్‌జిటి పోస్టులకు కోత పడినట్లు తెలుస్తోంది.

సన్నద్ధానికి సమయమేదీ?

డిఎస్‌సి వెలువరించినా అభ్యర్థుల్లో ఆనందం లేకుండా పోయింది. పరీక్ష సిలబస్ ఎక్కువగా ఉండడంతో సన్నద్ధం కావడానికి తగినంత సమయం లేదని పలువురు అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. డిఎస్‌సి-2018లో డిఎస్‌సి, టెట్ వేర్వేరు నెలల్లో నిర్వహించారు. టెట్ పరీక్షను 2018 జూన్‌లో, డిఎస్‌సి పరీక్షను డిసెంబరులో నిర్వహించారు. దీంతో చదవడానికి చాలినంత సమయం దొరికింది. దీంతోపాటు అప్పట్లో నోటిఫికేషన్‌కు, డిఎస్‌సి పరీక్షకు సుమారు మూడు నెలల సమయం ఉండడంతో అభ్యర్థులు సిలబస్ పూర్తి చేయడానికి అవకాశం దొరికింది. ఈసారి టెట్, డిఎస్‌సి మధ్య ఆరు రోజులు మాత్రమే విరామం ఉంది. టెట్ పరీక్ష మార్చి తొమ్మిది వరకు జరుగుతుండగా, డిఎస్‌సి పరీక్ష మార్చి 15 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. దీంతో సమయం ఎక్కడ సరిపోతుందని నిరుద్యోగ అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు.

నోటిఫికేషన్ నిరాశపరిచింది

నేను 2018 డిఎస్‌సిలో కొద్ది మార్కులతో కోల్పోయాను. ఐదారేళ్లుగా నోటిఫికేషన్ లేకపోవడంతో ఎక్కువ ఖాళీలు ఉంటాయని అనుకున్నాం. ఐదేళ్లుగా విజయనగరంలో రూమ్ తీసుకుని పరీక్షకు సాధన సాగిస్తున్నాను. తీరా తీరా చూస్తే జిల్లాలో 101 పోస్టులకే ప్రకటన ఇస్తున్నారని తెలిసింది. డిఎస్‌సికి చదువుతున్న వారందరం తీవ్ర నిరాశ చెందాం.

- ఐ.తవిటిరాజు, నర్సాపురం, జి.సిగడాం

సిలబస్ ఎలా చదవాలి?

నేను 2014 నుంచి డిఎస్‌సి రాస్తూనే ఉన్నాను. 2018 డిఎస్‌సిలో స్వల్ప మార్కులతో ఉద్యోగం కోల్పోయాను. ఈసారి ఎలాగైనా సాధించాలని అప్పట్నుంచి సాధన సాగిస్తూనే ఉన్నాను. టెట్, డిఎస్‌సి తక్కువ సమయంలో నిర్వహిస్తుండడంతో, సన్నద్ధమయ్యేందుకు సమయం చాలదు. 30, 35 రోజుల్లో సిలబస్ పూర్తి చేయడం కష్టమే.

- పి.రమణమ్మ, బురిడికంచరాం (జి.సిగడాం)

11 నుంచి 'శంఖారావం'

- 13 వరకు జిల్లాలో లోకేష్ పర్యటన
- ఇచ్ఛాపురం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం
- రోజూ 3 నియోజకవర్గాల్లో పర్యటన
- టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 11 నుంచి శంఖారావం పేరిట ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ వెల్లడించారు. ఇచ్ఛాపురం నుంచి శంఖారావం ప్రారంభం కానుందని తెలిపారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. యువగళం పాదయాత్ర జరగని ప్రాంతాల్లో లోకేష్ పర్యటించనున్నారని తెలిపారు. ప్రజలు, పార్టీ శ్రేణుల్లో చైతన్యం నింపడమే 'శంఖారావం' లక్ష్యమన్నారు. రోజూ మూడు నియోజకవర్గాల్లో పర్యటన ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 11న ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో 12న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆమదాలవలస, 13న పాతపట్నం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో సభలు నిర్వహించనున్నట్లు వివరించారు. జగన్ పాలనలో మోసపోయిన వారికి భరోసా కల్పించే దిశగా శంఖారావం సాగుతుందని తెలిపారు.

అంకెల గారడీ బడ్జెట్

ఎన్నికల ముందు అంకెల గారడీతో రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌండ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని రవికుమార్ విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకూ నిధులు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. కేటాయింపుల్లో కోతలు పెట్టి పన్నుల భారం మోపేదిగా బడ్జెట్ ఉందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. ప్రతి స్కీమ్ వెనుక ఒక స్కామ్ దాగి ఉందని ఆరోపించారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌ల మొదలు వారికిచ్చే కిట్లు, స్కూళ్లకు వేసిన రంగుల్లో రూ.వేల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగ పడే అనేక పథకాలను రద్దు చేసి నిధులను దారిమళ్లించారన్నారు. వ్యవసాయ, ఆక్వా, నిర్మాణ రంగం కుదేలైందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లే దుస్థితిని తీసుకొచ్చారని ధ్వజమెత్తారు.

నేడు డీ వార్మింగ్ డే

- విద్యార్థులందరికీ మాత్రలు వేయాలి
- డిఎంహెచ్‌ఒ బి.మీనాక్షి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఈనెల తొమ్మిదో తేదీన డీవార్మింగ్ డే సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా నమిలి తినిపించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలోని ఆమె ఛాంబరులో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మాత్రలు తీసుకోవడం వల్ల దుష్ప్రభావాలు ఉంటాయన్న అపోహను తొలగించాలన్నారు. తద్వారా ప్రతి విద్యార్థి మాత్రలు వేసుకునేందుకు ముందుకొస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఒకటి నుంచి రెండేళ్ల వరకు సగం మాత్ర, మూడు నుంచి 19 ఏళ్ల వరకు విద్యార్థులతో పాటు పాఠశాల, కళాశాలలకు వెళ్లని పిల్లలకు అంగన్వాడీల ద్వారా మాత్రలు వేయించాలన్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత ప్రతి విద్యార్థికి ఒక మాత్రను వైద్యారోగ్య, విద్యాశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తల సమన్వయంతో నమిలి తినిపించాలన్నారు. జిల్లాలో మొత్తం 4,54,835 మందికి మాత్రలు పంపిణీ చేయబడ్డాయని చెప్పారు. ప్రతి పాఠశాలకు ఒక ఆరోగ్య సిబ్బందిని పర్యవేక్షకుడిగా నియమించినట్లు తెలిపారు. ఈనెల 16న మాప్ అప్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ జిల్లా సమన్వయకర్త సి.పి శ్రీదేవి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త ప్రకాష్, వెంకటలక్ష్మి, ప్రవీణ్, సుజాత, ప్రోగ్రాం మేనేజర్ అప్పలనాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్‌ఒ మీనాక్షి తదితరులు

సాధారణ ఎన్నికలకు సమాయత్తం

- రాజకీయ పార్టీల సహకారం కీలకం
- కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రానున్న సాధారణ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో 32వ వారపు సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు జిల్లా యంత్రాంగ సన్నద్ధతను తెలిపేందుకే ప్రతి వారం సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడా రీ పోలింగ్ లేకుండా ఉండడం, ఓటింగ్ శాతాన్ని పెంచడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించామని... వెబ్ కాస్టింగ్, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం కోసం ప్రణాళికలు పూర్తి చేశామని వివరించారు. స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కోసం కేటాయించిన కేంద్రాన్ని తనిఖీ చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులను దాదాపు పూర్తి చేశామన్నారు. నామినేషన్లకు చివరి రోజు వరకు ఓటరు జాబితాలో చేర్పులు, మార్పుల కోసం అవకాశం ఉందన్నారు. ఎన్నికల తేదీని ప్రకటించిన తర్వాత మాత్రం తొలగింపు ప్రక్రియ నిలిచిపోతుందని స్పష్టం చేశారు. ఓటరు సహాయం కోసం 1950 టోల్ ఫ్రీ నంబరు పనిచేస్తుందని చెప్పారు. రాజకీయ పార్టీలు లిఖితపూర్వకంగా గానీ ఫోన్ ద్వారా గానీ సలహాలు, ఫిర్యాదులు చేయదలుచుకుంటే ప్రత్యేకంగా ఈమెయిల్, ఫోన్ నంబరును కేటాయిస్తామని, వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. ఫారం-7 దాఖలు విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరిపై జిల్లాలో క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వ్యక్తులపైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. తుది ఓటరు జాబితా ప్రకటన తర్వాత 0.1 శాతం మించి ఓటర్లను తొలగించడం సాధ్యం కాదన్నారు. గత వారం రోజుల్లో మార్పులు, చేర్పులు, ఇతర సవరణల కోసం 11,536 మంది దరఖాస్తులు చేసుకున్నారని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లో ఒక నోడల్ ఆఫీసర్ ఆధ్వర్యాన నలుగురు ప్రత్యేక అధికారులతో మొత్తం 13 మంది సప్లిమెంటరీ జాబితా కోసం పనిచేస్తున్నారని వివరించారు. వీటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేస్తామన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ రామ్మోహనరావు, వైసిపి నాయకులు రౌతు శంకరరావు, టిడిపి నాయకులు పి.ఎం.జె బాబు, కాంగ్రెస్ నాయకులు డి.మల్లిబాబు, బిజెపి, బిఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉప రవాణా కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

రోడ్డు భద్రతా నియమాలతో ప్రమాదాల నివారణ

ఉప రవాణా కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని ఉప రవాణా కమిషనర్ ఎ.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. 35వ జాతీయ భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. డ్రైవింగ్ చేసే ప్రతిఒక్కరూ సీటు బెల్టు, హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మైనర్లు, మద్యం తాగి వాహనం నడపడం నేరమన్నారు. 18 ఏళ్లు దాటిన వారు మోటార్ వెహికల్ లైసెన్సులను తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. చాలాచోట్ల బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సేఫ్టీ స్పాట్స్‌గా మార్చినట్లు తెలిపారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యపానం, అతి వేగం వల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలుగుతున్నామని తెలిపారు. అందరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలన్నారు. సదస్సులో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు పి.వి గంగాధర్, ఆర్.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల నియమావళి, సమాచార సాంకేతికతలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సిపిఒ, మాస్టర్ ట్రైనర్ లక్ష్మీప్రసన్న అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి (ఎఎల్‌ఎంటి) మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా తరగతుల్లో మాస్టర్ ట్రైనర్స్, జెడ్‌పి డిప్యూటీ సిఇఒ ఆర్.వెంకట్రామన్, మెప్మా పీడీ కిరణ్ కుమార్ ఎంసిసి, ఐటిలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులు, ఎన్నికల నియమావళిపై ఎఎల్‌ఎంటిల నిర్వహణ అత్యంత కీలకమన్నారు. ఎన్నికల్లో ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ ఉండదని, ఎన్నికల నియమ నిబంధనలే కీలకమని చెప్పారు. ప్రభుత్వానికి సంబంధించి పథకాల పేర్లు, రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలు కనిపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు ఫ్లయింగ్ స్క్వాడ్స్ నిర్వహించాల్సిన విధులు, ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మాక్ పోలింగ్‌పై ఎఎల్‌ఎంటిలకు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్‌లపై వీడియో ద్వారా అవగాహన కల్పించారు. ఇవిఎంలపై అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్‌కు మెప్మా పీడీ కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ రామ్మోహనరావు, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ తదితరులు

రేపు జెడ్‌పి స్థాయీ సంఘ సమావేశాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలను ఈనెల పదో తేదీన నిర్వహించనున్నట్లు జెడ్‌పి సిఇఒ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు 6వ స్థాయి, 11 గంటలకు 3వ స్థాయి, మధ్యాహ్నం 12 గంటలకు ఐదో స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు 2వ స్థాయి, మూడు గంటలకు 4వ స్థాయి, సాయంత్రం నాలుగు గంటలకు 7వ స్థాయి, ఐదు గంటలకు ఒకటో స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE CHAIRMAN SPECIAL COURT UNDER LAND GRABBING (PROHIBITION) ACT, 1982 CUM PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT SRIKAKULAM. IN LGOP: 1/2023

Between:
Md. Zakriah, Md. Zakriah ...Petitioner
And:
Perla Samba Murthy& others ...Respondents

To,
R-9. Nadimpalli Seetarama Raju, S/o Late Narasa Raju, aged 65 years, door No.13- 11-21/3, near Kalyani Theater, Srikakulam town and district-532001.
R-10. Dantuluri Venkata Rama Raju, S/O Late Lakshmi Narsimha Raju, aged 72 years, R/O Duppalavalasa @ Budhavaram Peta, Thotapalem Road, Srikakulam district-532001.
R-16. Tadikamalla Ranganayakamma, W/o Purna Chandra Shekara Rao, aged 54 years, R/O Door No.16-14-55, Plot No.32, SET Junior College, Gujarathipeta, Srikakulam-532005.

పై నెంబరు గల **LGOP.1/2023**లో 9,10,16వ ప్రతివాదులు చనిపోయినందు వారి యొక్క వారసులు ఎవరైన ఉన్న ఎడల **తేది 23-02-2024న వాయిదా యున్నది.** గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని కోర్టుకు పై **తేదీన ఉదయం 10.30** పగలు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి వారసులు ఎవరులేరని తీర్మానించమగునని యిందు మూలంగా తెలియచేయడమైనది.

(As per court order)

దుంపల రమణరావు
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్: 9949291368.

విరాళాన్ని అందజేస్తున్న దానేటి శ్రీధర్

వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలి

డాక్టర్ దానేటి శ్రీధర్ పిలుపు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు ప్రజలు సహకరించాలని ప్రముఖ వైద్య నిపుణులు దానేటి శ్రీధర్ కోరారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి రూ.లక్ష విరాళాన్ని ఆలయ ఇఒ రమేష్‌బాబుకు గురువారం అందజేశారు. రథసప్తమి వేడుకలకు యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఇఒను కోరారు. అనంతరం శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ కోసం ప్రజలు రాజకీయాల్లో మార్పులు తీసుకురావాలన్నారు. 30 నుంచి 80 ఏళ్ల వరకు ఒకే రాజకీయ కుటుంబంలోని వ్యక్తులు అభ్యర్థులుగా పోటీ చేయడం వల్ల యువతకు అవకాశం లేకుండా పోతుందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజకీయం అంటే సంఘ సేవ అని, సమాజంలో సేవ చేసే వారికే ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. కలుషితం లేని స్వచ్ఛమైన రాజకీయాల కోసం అందరం కలసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. భవిష్యత్‌ను శాసించే రాజకీయాలను నడిపించేది సమర్థవంతమైన నాయకులైతే యువత భవిత ఉన్నతంగా ఉంటుందన్నారు. స్వచ్ఛమైన రాజకీయాల కోసం త్వరలోనే ప్రజల ముందుకు వస్తానన్నారు.

రథసప్తమికి పిల్లలకు ప్రత్యేక సౌకర్యాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న అప్పారావు

రథసప్తమి వేడుకల్లో భాగంగా ఈనెల 16న అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించడానికి వచ్చే పిల్లలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కె.అప్పారావు, సభ్యులు గొండు సీతారాం అధికారులకు సూచించారు. అరసవల్లి ఆలయ ప్రాంగణంలో రథసప్తమి వేడుకల్లో పిల్లలకు కల్పించే సౌకర్యాలపై ఆలయ అధికారులు, ఐసిడిఎస్, కార్మిక, వైద్యారోగ్య, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో గురువారం సమీక్షించారు. తల్లి పాలను పిల్లలకు అందించడానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వికలాంగులైన పిల్లలు, చిన్నారులకు ప్రత్యేక క్యూలైన్లలో అనుమతించాలన్నారు. ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లలో తాగునీరు, వేడి పాలు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో వైద్య శిబిరాలు, తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించే బాధ్యతలను చైల్డ్‌లైన్ సంస్థలు నిర్వహించాలన్నారు. ఉత్సవాల్లో బాలల హక్కుల పరిరక్షణకు విఘాతం కల్పించే ప్రభుత్వ శాఖలపై క్రమశిక్షణా చర్యలకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. అనంతరం రిమ్స్‌లో పిల్లలకు అరుదైన, దీర్ఘకాలిక వ్యాధులకు అందిస్తున్న చికిత్సలపై సమీక్షించారు. పిల్లల వార్డులను సందర్శించి వైద్యం అందుతున్న తీరును తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. సమావేశాల్లో అరసవల్లి ఆలయ ఇఒ రమేష్‌బాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ యు.శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి రమణ, రిమ్స్ ఆర్‌ఎంఒ వి.బాల సుభాషిణి, డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ నాయక్, పిల్లల వైద్య విభాగాధిపతి కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఈనెల 16న నిర్వహించనున్న రథసప్తమి ఉత్సవ ఏర్పాట్లను శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియా గురువారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణంతో పాటు ఇంద్రపుష్కరిణి, క్యూలైన్లు ఏర్పాటు చేసిన ప్రదేశాలు, పుర వీధులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులతో ఆమె మాట్లాడుతూ యాత్రికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మరుగుదొడ్ల ఏర్పాటు, ఇంద్రపుష్కరిణి వద్ద స్నానపు గదులు, మహిళా యాత్రికుల కోసం దుస్తులు మార్చుకోవడానికి అనువైన పరిస్థితులు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా మంచినీరు, వైద్య సదుపాయం, మరుగుదొడ్లు తదితర అంశాల్లో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేయాల్సిందే

శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న గొండు శంకర్

ఆమదాలవలస : నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం 2022ను రద్దు చేయాలని న్యాయవాదులు చేపట్టిన నిరసన దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ శిబిరాన్ని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలు ప్రజలకు నష్టదాయకమన్నారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు న్యాయవ్యవస్థకు లోబడి ఉంటాయని, సివిల్ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ఆలోచనతో ల్యాండ్ వ్యవహారాలు కోర్టు పరిధిలో లేకుండా చేయడం తగదన్నారు. దీనివలన సామాన్య ప్రజలకు ఉండే చిన్నపాటి కమతాలు సైతం వారికి అందకుండా పోయే ప్రమాదముందన్నారు. న్యాయవాదులు చేస్తున్న ఉద్యమానికి తనవంతు పూర్తి సంఘీభావం తెలిపారు. శిబిరాన్ని జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ సందర్శించారు. రెవెన్యూ వ్యవస్థ ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉందని, దోపిడీలు, దౌర్జన్యాలకు మార్గం సుగమం చేసేందుకు ప్రభుత్వం ఈ ఆలోచన చేసిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని సూర్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు సుభాష్, గొండు వెంకటరమణ, పార్థసారథి, పైడి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస : ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయాలని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కణితి విజయలక్ష్మి భాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేయాలని కోరుతూ కోర్టు ఆవరణలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూహక్కు చట్టం జిఒ నెంబర్ 512 న్యాయవాదులకు గొడ్డలి పెట్టు అని అన్నారు. ప్రజలు, రైతులకు హానికరమైన టైటిల్ యాక్ట్ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టంతో ప్రజల భూములు, స్థిరాస్తి హక్కులను న్యాయవ్యవస్థ పరిధి నుంచి తొలగించి రాజకీయ దళారులకు అప్పగించడమే ఈ యాక్ట్ ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కార్యక్రమంలో ఐలు రాష్ట్ర కమిటీ సభ్యుడు బొడ్డేపల్లి మోహనరావు, పైడి వరాహ నరసింహం, తమ్మినేని అన్నం నాయుడు, గురుగుబెల్లి ప్రభాకరరావు, కిల్లి మార్కండేయులు, వాడవలస రాజేశ్వరరావు, బూర్లె సీతారాం, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ వెంకటేశ్వరరావు

'ఐతమ్' సహకారం భేష్

డిఇఒ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

జిల్లాలో 23 అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ద్వారా హాజరైన 50 సైన్స్ ప్రాజెక్టులకు టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సహాయ, సహకారాలు అందించడంపై డిఇఒ కె.వెంకటేశ్వరరావు ప్రశంసించారు. 'ఐతమ్, అటల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ (సెషన్-2)' అనే కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సదస్సును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యునిసెఫ్, సమగ్ర శిక్ష అభియ, ఎస్ఇఆర్టి, ఐతమ్, విజ్ఞాన్ ఆశ్రమ సహకారంతో రాష్ట్రంలో తొలిసారిగా ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటువంటి విజ్ఞాన సదస్సును పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థుల సహకారంతో పాఠశాల విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు సాంకేతిక సహకారం అందించడంతో ప్రతివ్యక్తి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజ హితానికి పాటు పడాలని ఆకాంక్షించారు. సమాజ హితానికి చూపుతున్న చొరవకు ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావును అభినందించారు. కార్యక్రమంలో టెక్కలి ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి, యునిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి టి.సుదర్శనరావు, సైన్స్ జిల్లా అధికారి కుమారస్వామి, ఐతమ్ ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి.విజయకుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ జి.సతీష్, హెచ్ఒడిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జ్యోతీశ్వరరావు

నాలుగో రోజుకు నిరాహార దీక్ష

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

దేశ వ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇపిఎస్ పెన్షనర్లు చేస్తున్న ఆందోళనల్లో భాగంగా జ్యోతిరావు పూలే పార్కు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాల్గోరోజుకు చేరింది. ఈ శిబిరంలో పోస్టల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు జె.జ్యోతీశ్వరరావు మాట్లాడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఇపిఎస్ పెన్షనర్లకు న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. దశాబ్దాల తరబడి పనిచేసిన ఇపిఎస్ పెన్షనర్లకు కనీసం రూ.వెయ్యి పెన్షన్ రాని దుస్థితిలో లక్షలాదిమంది ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ రూ.9 వేలు, కరువు భత్యం ఇవ్వాలని, ఉచిత వైద్య సదుపాయం కల్పించా లని కోరారు. శిబిరంలో ఆల్ పెన్షనర్స్ అండ్ విశ్రాంత పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొంతం పార్వతీశం, మణికొండ ఆదినారాయణమూర్తి, లక్ష్మణరావు, పి.సన్యాసిరావు, ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' యూనిట్ సందడి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ఎస్విసి థియేటర్లో ప్రదర్శిస్తున్న అంబాజీపేట మేరేజీ బ్యాండు చిత్రం యూనిట్ గురువారం సాయంత్రం సందర్శించారు. సినీ అభిమానుల కేరింతల నడుమ యూనిట్ సభ్యులు సందడి చేశారు. చిత్ర దర్శకులు దుశ్యంత్ కటికనేని, నిర్మాత దీరజ్ మొగిలినేని, చిత్ర హీరో సుహాస్, శివానీ, జగదీష్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ తదితరులు మ్యాట్నీ షో సమయంలో సందడి చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు దుశ్యంత్, హీరో సుహాస్లు మాట్లాడుతూ కుటుంబ సభ్యులంతా హాయిగా నవ్వుకుంటూ సినిమాను చూసేందుకు వీలున్న కుటుంబ కథా చిత్రమని, ఈచిత్రాన్ని ఆదరించేందుకు ప్రతిఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్కు వచ్చి సినిమా చూడాలన్నారు. ఇప్పటి వరకు పలు చిత్రాల్లో నటించి ప్రేక్షక హృదయాల్లో చోటు దక్కించుకున్న తనను ఈ చిత్రం ద్వారా ఆదరించాలని సుహాస్ కోరారు. ఈచిత్రం అందరూ నచ్చేది, మెచ్చేదిగా ఉంటుందన్నారు.

మాట్లాడుతున్న హీరో సుహాస్

నేటి నుంచి సామాజిక తనిఖీలు

మాట్లాడుతున్న ఎంపిడిఒ సూర్యనారాయణ

పొందూరు: మండల పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో జరిగిన అన్నిరకాల పనులపై పలు గ్రామాల్లో శుక్రవారం నుంచి సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సామాజిక తనిఖీ బృందం, సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 29 పంచాయతీల పరిధిలో వేతన వ్యయాలు కింద చెల్లించిన సుమారు రూ.8.6 కోట్లు, అలాగే 27 సచివాలయాల పరిధిలో చేపట్టిన ప్రాధాన్యత భవన నిర్మాణాలకు సంబంధించి సుమారు రూ.4.62కోట్ల పనులపై ఈ తనిఖీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో సామాజిక తనిఖీలు సందర్భంగా గుర్తించిన లోపాలపై ఆయా గ్రామసభల్లో తెలియజేయడంతో పాటు మండల స్థాయిలో జరిగే ప్రజావేదికలో చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్ఛార్జి ఎస్ఆర్పి ఎస్.శ్రీనివా సులు, ఎపిఒ పి.శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

బడ్జెట్లో కొత్త అంశాల్లేవు

కవిటి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంచనాలు కొండంతైతే.. ఖర్చులు పిసరంతని ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఒక ప్రకటనలో విమర్శించారు. రూ.13వేల కోట్ల రెవెన్యూ లోటును రూ.44వేల కోట్లకు, రూ.35 వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదని ఎద్దేవా చేశారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్లో కొత్త అంశాలు ఏమీ లేవని ఎమ్మెల్యే పెదవి విరిచారు. ఓవైపు ధరల పెంపు, మరోవైపు పన్నుల భారం, ఇంకోవైపు విద్యుత్ ఛార్జీల వడ్డనతో ప్రజలు అల్లాడిపోయారని వ్యక్తం చేశారు.

అక్షర సౌందర్యం 'శ్రీపతి' మృతి


శ్రీపతి (ఫైల్)

కవిటి: మండలంలోని భైరిపురానికి చెందిన ప్రముఖ రచయిత శ్రీపతి ఇక లేరు. విరసం తొలితరం నావికుడు, ప్రముఖ రచయిత శ్రీపతి (పుల్లట చలపతి) వయోభారంతో బుధవారం రాత్రి ఏడు గంటలకు పరమపదించారు. హైదరాబాద్లోని ఓ ఆస్పత్రిలో మృతి చెందడంతో అక్కడే గురువారం దహన సంస్కారాలు నిర్వహించారు. మంచుపల్లకి - మరి తొమ్మిది, సత్యజిత్ రాయి ఎవరు, బెనారస్ చిత్రాలు వంటి కథా సంపుటాలు ఆయన కలం నుంచి వెలువరించారు. కాటుక కళ్ళు - కథలు మూడు ఆయన చివరి కథా సంపుటం. తన స్వగ్రామం నేపథ్యంగా శ్రీపతి రాసిన మామిడి పళ్ల ఊరు ఆయన చివరి కథ. ఏ కథాంశం చెప్పినా పూదోటలా సౌందర్యంగా చెప్పడం శ్రీపతి శైలి. శ్రీపతికి ఇద్దరు సంతానం. ఒక అబ్బాయి గుండెపోటుతో కొన్నాళ్ల క్రితం చనిపోతే, గతేడాది జీవన సహచరి శారద అనారోగ్యంతో చనిపోయారు. శ్రీపతి వృత్తిరీత్యా హైదరాబాద్లో స్థిరపడ్డారు.

(ఇన్సెట్లో రాము (ఫైల్)

అశ్రునివాళి మధ్య అంత్యక్రియలు

ప్రజాశక్తి - టెక్కలి/రూరల్

మండలంలోని గూడెంకు చెందిన పిట్ట రాము బిఎస్ఎఫ్ జవాన్ అంత్య క్రియలు గురువారం రాత్రి స్వగ్రామంలో నిర్వహించారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తా రైల్వే ట్రాక్పై ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ముందుగా టెక్కలి నుంచి గూడెం వరకూ ర్యాలీ మధ్య మృతదేహాన్ని తీసుకెళ్లారు. మృతదేహం జాతీయ జెండాను కప్పి సైనిక లంచనాలతో అంత్యక్రియలు నిర్వహిచారు. జవాన్కు భార్య సుజాత ఉన్నారు. రాము మృతిపై పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఇద్దరికి గాయాలు

టెక్కలి రూరల్: స్థానిక జగతిమెట్ట సమీపంలో గురువారం ఆటో బోల్తా పడిన ఘటనలో కోటబొమ్మాళి మండలం బలరాంపురానికి చెందిన కె.సోమేశ్వరరావు, కె.ప్రసాద్ గాయపడ్డారు. బలరాంపురం నుంచి ఇద్దరు ఆటోపై టెక్కలి వస్తున్న క్రమంలో జగతిమెట్ట కూడలి సమీపంలో ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకుకెళ్లి బోల్తా పడింది. క్షతగాత్రులను నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. సోమేశ్వరరావుకు ప్రథమ చికిత్స అందజేసి జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంజనేయస్వామి హుండీ చోరీ

ఆమదాలవలస : మండలంలోని బొబ్బిలిపేటలోని అభయాంజనేయ స్వామి హుండీ ఆదాయం చోరీకి గురైనట్లు సర్పంచ్ గొండు రమణమూర్తి గురువారం తెలిపారు. ఏటా ఫిబ్రవరి నెల చివరిలో హుండీ ఆదాయం లెక్కిస్తామని అన్నారు. అయితే ఈ ఏడాది హుండీ దాయం లెక్కింపు జరగకముందే బుధవారం అర్ధరాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం తాళాలు పగలగొట్టి హుండీలను డబ్బులు దొంగలించినట్లు తెలిపారు. గతేడాది ఈ హుండీ ద్వారా రూ.70 వేలు నగదు చేకూరిందన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

ధ్రువపత్రాన్ని అందజేస్తున్న శ్రీనివాసరావు

కళాకారులకు అరుదైన గౌరవం

ఇచ్ఛాపురం: దూరదర్శన్ యాదగిరి టివి ఛానల్ బి-గ్రేడ్ ఆర్టిస్టులుగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఇచ్ఛాపురానికి చెందిన నాట్య గురువు శృతి పట్నాయక్ దట్టి కావ్యాలు ఎంపికయ్యారు. హైదరాబాద్లో శాస్త్రీయ కూచిపూడి నృత్య విభాగంలో బి-గ్రేడ్ ఎంపికలో శృతిపట్నాయక్, దట్టి కావ్య, చక్కని ప్రతిభతో నాట్యం చేయడంతో కళాకారులుగా ఎంపికయ్యారు. దూరదర్శన్ యాజమాన్యం ద్వారా ధ్రువపత్రాలను అందుకున్నట్లు అకాడమి చైర్మన్ వెంకటేశ్వర పట్నాయక్ తెలిపారు. గత ఆగస్టు 8న హైదరాబాద్లో జరిగిన పోటీల్లో 18 ఏళ్లు దాటిన అనేక చోట్ల నుంచి వచ్చిన కళాకారులు పాల్గొన్నారు.

పగడాలమ్మకి ఉద్యోగోన్నతి

పగడాలమ్మ

టెక్కలి : టెక్కలి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిగా విధులు నిర్వర్తించిన గార పగడాలమ్మకి ఉద్యోగోన్నతి లభించింది. పార్వతీపురం మన్యం జిల్లా డిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏడాదిన్నర క్రితం టెక్కలి డిప్యూటీ డిఇఒగా బాధ్యతలు స్వీకరించారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో టెక్కలి డివిజన్ రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉండడానికి కృషి చేశారు. ఈమె ఉద్యోగోన్నతిపై బదిలీ కాబడడంతో డిప్యూటీ డిఇఒ ఆర్.విజయకుమారికి టెక్కలి డివిజన్ ఇన్ఛార్జి బాధ్యతలు అప్పగించారు.

11న ఉచిత వైద్య శిబిరం

సోంపేట: సోంపేట పట్టణంలోని గాంధీ మండపం కూడలి వద్ద వద్ద ఈ నెల 11న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్క్లబ్ మండల అధ్యక్షులు గోపి, సభ్యులు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యులు పి.వి.నవీన్ కుమార్, మల్ల ఫణీంద్ర, జ్యోతి బిసాయి, రాకేష్ వైద్య శిబిరంలో పాల్గొని సేవలందిస్తారని అన్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


వీల్చైర్తో యోగి

వీల్చైర్ వితరణ

కవిటి: మండలంలోని బొరివంకకు చెందిన హెల్పింగ్ హేండ్స్ సంస్థ మరోసారి తన ఔదార్యం చాటుకుంది. మండలంలోని బొగిడియాపుట్టుగకు చెందిన యోగి పక్షవాతంతో బాధపడుతూ నడవడానికి ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హేండ్స్ సభ్యుడు కాశీ సాహు సీతయ్య ఫౌండేషన్ సహకారం ద్వారా యోగికి గురువారం వీల్ చైర్ అందజేశారు. కార్యక్రమంలో కె.మన్మథరావు, సభ్యులు పాల్గొన్నారు.

చురుగ్గా రోడ్డు నిర్మాణ పనులు

నరసన్నపేట: నరసన్నపేట కేంద్రంలో వైస్ ఎంపిపి పాగోటి రాజారావు ఆధ్వర్యాన చురుగ్గా రోడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయి. గురువారం స్థానిక కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న రహదారిని హైవేని కలుపుతూ సిమెంట్ రోడ్డు పనులు చేశారు. ఈ పనులను ఎన్ఆర్ఇజిఎస్, మండల పరిషత్, సిఎం డిఎఫ్ నిదులు రూ.20 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు పిఆర్ఎఇ మోహన్ తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజేంద్ర, వార్డు సభ్యులు ముద్దాడ అప్పలనాయుడు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న రాజారావు

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

అవగాహన కల్పిస్తున్న సిఐ అవతారం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, నిబంధనలు పాటించని వాహనదారులపై, దుకాణదారులపై చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ అవతారం తెలిపారు. గురువారం కాలేజీ రోడ్డులో పండ్ల షాపులు, శివ జ్యోతి మెస్, వేణుగోపాల ఆస్పత్రి పరిసరాల్లో తోపుడు బళ్ల యజమానులతో ఆయన మాట్లాడారు. నగర విస్తరణలో భాగంగా రోజురోజుకు నగరంలో ట్రాఫిక్ సమస్య అధికమవుతుందని, వాహనదాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన నిబంధనలను పాటించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించి రోడ్డు ఆక్రమణలకు పాల్పడితే ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న షాపులను తొలగించే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామన్నారు. షాప్ యజమానులకు ట్రాఫిక్ సిబ్బంది సూచించిన ప్రాంతాల్లో మాత్రమే షాపులు నిర్వహించాలన్నారు.

ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం

పరిశీలిస్తున్న తహశీల్దార్ సురేష్

వజ్రపుకొత్తూరు: మండలంలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తహశీల్దార్ ఎం.సురేష్ సూచించారు. మండలంలోని గరుడబద్ర, చీపురుపల్లి సచివాలయాల్లో నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల స్థలం బదలాయింపు దస్తావేజు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. మండలంలో 1190 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం గతంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు. ఐదు రోజుల్లో 602 మంది మహిళలు తమ పేరున బదలాయింపు దస్తావేజుల రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ పక్కగా నిర్వహించాలని సిబ్బందిని సూచించారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ పొందిన వారికి పదేళ్ల తరువాత పూర్తి హక్కులు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో డిటి వి.గిరిరాజ్, రెవెన్యూ పరిశీలకులు పవిత్ర పాల్గొన్నారు.

'చేయూత'తో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - ఆమదాలవలస

ప్రభుత్వం నవరత్నాలను అర్హులకు అందజేయడంలో భాగంగా బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు చెందిన 45 ఏళ్లు పైబడి 60 ఏళ్ల మధ్య వయసుగల మహిళలకు రూ.75 వేలు నాలుగు విడతల్లో రూ.18,750 చొప్పున్న మంజూరు చేస్తున్న వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి సాధ్యపడుతుం దని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గురువారం మండలంలో బొబ్బిలిపేట గ్రామ సంఘంలో చేయూతపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అర్హులకు ఇప్పటికే మూడు విడతలు చెల్లించారని, నాల్గవ విడత నిధులను ఈ నెలలో విడుదల చేయనున్నట్లు వివరించారు. చేయూత లబ్ధిదారులు తప్పనిసరిగా వారి జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన యూనిట్లను స్థాపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ కో-ఆర్డినేటర్ సుభద్ర, విఒఎ శృతి, గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహన కలిగిస్తున్న ఎపిఎం కూర్మారావు

ప్లేట్లెట్స్ దానం


ప్లేట్లెట్స్ దానం చేస్తున్న పద్మభూషణ సాయి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నా తుది శ్వాసవరకు నా రక్తపు బొట్టును అందిస్తానని జెసిఐ డైరెక్టర్ పద్మభూషణ సాయి తెలిపారు. నగరంలో ఒక ప్రైవేట్ వైద్యశాలలో అత్యవసరంగా సింగల్ డోనర్ ప్లేట్లెట్స్ అవసరమని తెలుసుకున్న ఆయన బ్లడ్ బ్యాంక్ను సంప్రదించి దానమిచ్చారు. ఆయన నగరంలో దినేష్ కంటి వైద్యశాలలో టెక్నీషియన్గా పనిచేస్తున్నారు. ఈసందర్భంగా ఆయనను జెసిఐ వ్యవస్థాపకులు జామి భీమశంకర్, డా. టి.మణికంఠ అభినందించారు. గతంలో ప్లేట్లెట్స్ సంఖ్య తగ్గితే ఎక్కువగా చనిపోయే వారని, ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక విధానాలతో చికిత్స అందిస్తూ ప్రాణాపాయం నుంచి దాతల సహాయంతో వైద్యులు రక్షించగలుగుతున్నారనని భీమశంకర్ అభిప్రాపడ్డారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కిల్లారి వెంకటరమణ, సతీష్, టెక్నీషియన్లు నంది ఉమాశంకర్, కె.శివకుమార్, జెసిఐ అధ్యక్షులు కూన అనిల్ కుమార్, ట్రెజరర్ మధు పాల్గొన్నారు.

అప్పయ్యదొర ఆశయసాధనకు కృషి

ప్రజాశక్తి - పలాస

మాజీ ఎంపీ, ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్యదొర ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, దొర తనయుడు హనుమంతు విజయకుమార్ దొర(చిట్టి) అన్నారు. కాశీబుగ్గ దొరమార్గ్ వద్ద గురువారం దొర 90వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆఫ్షోర్ రిజర్వాయరు, కాశీబుగ్గ రైల్వే ఓవర్ వంతెనలు మంజూరు చేయించిన ఘనత దొరదేనని అన్నారు. దొర టిడిపి, కాంగ్రెస్, వైసిపి అన్ని పార్టీలతో కలిసి పనిచేశారని, అందువల్ల దొర అన్ని పార్టీలకు చెందినవారని అన్నారు. కార్యక్రమంలో దొర కుటుంబ సభ్యులు హనుమంతు వెంకటరావుదొర, రంగారావు దొర, రామ్మోహనరావుదొర, మురళీమోహన్, వాసుదేవరావు, న్యాయవాది వరిశ బాలకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పలాస : దొర విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న అభిమానులు

నందిగాం : మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అప్పయ్యదొర చిత్రపటానికి ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి, వైసిపి మండల అధ్యక్షులు తమిరి ఫాల్గుణరావు, జెసిఎస్ మండల కన్వీనర్ జడ్యాడ జయరాం, ఎంపిటిసి అంబోడి విష్ణు, సర్లాన భైరాగి, లవునిపల్లి ధనరాజ్, కనితి రామచంద్రుడు, రోనంకి ధర్మారావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

ఎలుగు సంచారంపై అప్రమత్తం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ఎలుగుల సంచారంపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్టు అధికారులు పోలయ్య, రాజు, సంతు అన్నారు. మండలంలోని కొండపల్లి, చినవంక, బాతుపురం తదితర గ్రామాల్లో గురువారం పర్యటించి ప్రజలను, విద్యార్థులను అప్రమత్తం చేశారు.

కొండపల్లి పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను కలిసి మాట్లాడారు. ఎలుగు బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఇదిలా ఉండగా ఉద్దానం తీరప్రాంత గ్రామాల్లో మూడు ఎలుగులు సంచరిస్తున్నాయని స్థానికులు తెలిపారు. ఎలుగులతో తమకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

ప్రజాశక్తి - మెళియాపుట్టి

మండలంలోని కోసమాలలో సాగుచేస్తున్న మొక్కజొన్న పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు మధుబాబు, మండల ఎఒ దానకర్ణుడుతో కలిపి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కజొన్న తెగుళ్ల బారిన పడే అవకాశం ఉందని, రైతులు నివారణా చర్యలు చేపట్టాలని సూచించారు. కోసమాల, మెళియాపుట్టి గ్రామాల్లో రబి కాలంలో సాగుతున్న మొక్కజొన్న పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆకు ఎండు తెగులు, కత్తెర పురుగు ఉధృతిని గమనించాలని అన్నారు. రైతులు సత్వరమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఫుడ్ అండ్ న్యూట్రిషన్ పథకం కింద వేప నూనె, ఇమా మెక్టిన్ బెంజేట్ రాయితీపై రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు యమున, త్రివేణి, పల్లవి పాల్గొన్నారు.

మొక్కజొన్నను పరిశీలిస్తున్న అధికారులు

విద్యార్థుల ప్రతిభ

పలాస : ఈ నెల 4 నుంచి 6 వరకు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్-14,17 బాల బాలికల టెన్నికాయిట్ పోటీల్లో బాలుర టీం ఛాంపియన్షిప్ విభాగంలో పదో తరగతి చదువుతున్న బి.సిద్ధార్థ, 14 ఏళ్లలోపు బాలికల విభాగంలో 9వ తరగతి చదువుతున్న పొందర శ్రావణి పాత్రో, యాదం వరలక్ష్మిలు నాగులో స్థానం సాధించారు. 19 ఏళ్లలోపు బాలుర విభాగంలో పదో తరగతి చదువుతున్న తెలుకల గణేష్ తృతీయ స్థానం సాధించారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, బి.శంకరరావు ఆర్.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు డి.దాశరథి, ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు టి.చిట్టిబాబు అభినందించారు.

తెలగలను బిసిల్లో చేర్చాలి

లావేరు : తెలగ సామాజిక వర్గాన్ని బిసి జాబితా లో చేర్చాలని ఉత్తరాంధ్ర తెలగ సంఘం నాయకులు పల్లంటి వెంకట రామారావు అన్నారు. ఇటీవల ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు చేపట్టిన పాదయాత్ర పన్నిండో రోజుకు చేరుకుంది. గురువారం జి.సిగడాం మండలం దేవరవలసలో ప్రారంభమై లావేరు మండలం కొత్తకుంకం చేరుకోవడంతో తెలగ సామాజిక వర్గం పివిఆర్కి స్వాగతం తెలుపుతూ సంఘీభావం తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలగ సామాజిక వర్గానికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగల్లో తీరని అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం బిసి జాబితాలో కలపాలన్నారు. తమను బిసి జాబితాలో చేర్చేవరకు పోరాటం కొనసాగుతుందన్నారు. దానికి అనుగుణంగానే ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. లావేరులో రాత్రి బస చేసి శుక్రవారం పాదయాత్ర ప్రారంభమై రణస్థలం మండలానికి చేరుకుంటుంది.

పాదయాత్రకు సంఘీభావం

పివిఆర్ పాదయాత్రకు పలువురు సంఘీభావం తెలిపారు. టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల మాజీ ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, కూనపల్లి దామోదర రావు, విజయనగరం జిల్లా బిజెపి అధ్యక్షుడు నడుకుదిటి ఈశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జడా శ్రీనువాసరావు, పైడిభీమవరం సర్పంచ్ రౌతు శ్రీనువాసరావు, ఇనుకోటి అప్పారావు సంఘీభావం తెలిపారు.


సన్మానిస్తున్న నాయకులు

సరుకులను పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

నిత్యావసర సరుకుల పంపిణీ

పొందూరు: మండలం లోలుగు ఉపహార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఏడు కుటుంబాలకు గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం, పప్పులు, రాగిపౌడర్, ఆయిల్ వంటి సరుకులను సంస్థ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ రజత్ కుమార్పాణి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బి.ఎం.పాల్, కో-ఆర్డినేటర్ ఏసుదాసు, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ లోపింటి అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో కొత్తపేట, ఇందిరమ్మ కాలనీ, కోర్టు ఏరియా, కోటబొమ్మాళి-1లో శుక్ర, శనివారాలు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎఇ జి.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటలకు విద్యుత్ నిలిపివేస్తున్నామని అన్నారు. సబ్స్టేషన్ మరమ్మతులు కారణంగా ఈ ప్రాంతాల్లో విద్యుత్ నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బదిలీ అధికారికి సత్కారం

సోంపేట: ఎంపిడిఒగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన బెందాళం వెంకటరమణను ఎంపిపి ఎన్.దాసు గురువారం సన్మానించారు. ఈ మేరకు వెంకటరమణ చేసిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి తడక యశోద పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూర్యకళ

సామాజిక రుగ్మతలు రూపుమాపాలి

ప్రజాశక్తి- పలాస

సామాజిక రుగ్మతలను, మూఢనమ్మకాలను రూపుమాపి మహిళా సాధికారత సాధించాలని పెప్సిండెంట్ కో-ఆర్డినేటర్ ఎస్.సూర్యకళ అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య, ఆరోగ్య, గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ హెల్ప్ లైన్, బ్రెడ్స్ సంస్థ, కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సంయుక్తంగా చైల్డ్ రైట్స్, ఆన్ లైన్ సేఫ్టీ, బాల్య వివాహాలు నేరం అనే సందేశాన్నిస్తూ గురువారం విద్యార్థులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్లు ఆర్.జాస్మిన్‌కుమారి, భాగ్యలక్ష్మి, కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్లు ఎస్.సీతాదేవి, నర్మద, ఎన్ఎస్ఎస్ పిఒ కొండల మధుబాబు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న ఆటో యూనియన్ సభ్యులు

కొనసాగుతున్న దీక్షలు

కవిటి: తమ గుర్తింపు, భవిష్యత్ భరోసా కోసం బెంతు ఒరియాలు కవిటిలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారానికి 43వ రోజుకి చేరుకున్నాయి. ఈ దీక్షలో బెంతు ఒరియాలకు చెందిన ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంతు ఒరియాలకు గుర్తింపు లభించే వరకూ, తమ బిడ్డల భవిష్యత్‌కు భరోసా దక్కేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రీధర్ సాహు, బృందావన్ సాహు, మురళి పాల్గొన్నారు.

కార్యకర్తలే టిడిపికి బలం

కోటబొమ్మాళి: కార్యకర్తలే టిడిపి బలమని, టిడిపి విజయానికి కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపిలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, టెక్కలి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షులు పూజారి శైలజ అన్నారు. మండలంలోని కొత్తపేట, సరియాబొడ్డపాడు గ్రామాల్లో జనసేన టెక్కలి నియోజకవర్గ నాయకులు పల్లి కోటేశ్వరరావు ఆధ్వర్యాన గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టి సింహాచలం, కర్రి అప్పారావు, శిమ్మ సింహాచలం, నంబాళ శ్రీనివాస్, బాడాన రమణమ్మ పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నందిగాం : నందిగాం బిసి కాలనీలో సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణానికి ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి గురువారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జడ్యాడ జయరాం, ఎంపిటిసి విష్ణు, సచివాలయం కన్వీనర్ మోహనరావు, ప్రగడ నూకయ్య, నీలయ్య పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

ఇచ్ఛాపురం : నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎన్నికలు రిటర్నింగ్ అధికారి బి.సుదర్శనదొర ఆదేశించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల అధికార సిబ్బందితో గురువారం సమీక్షించారు. అందరూ సెక్టార్ ఆఫీసర్స్ కచ్చితంగా వారికి కేటాయించిన రూట్లలో అన్ని పోలింగ్‌స్టేషన్లలో సదుపాయలు ఉండేటట్టు చూసుకోవాలన్నారు. అనంతరం రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.బి.అప్పారావు, డిటి గురుప్రసాద్ పాల్గొన్నారు.

టిడిపి పూర్వవైభవానికి కృషి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

టిడిపి పూర్వ వైభవానికి కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష కోరారు. మండలంలోని అనంతగిరి పంచాయతీలో పల్లెపల్లెకు టిడిపి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు స్తబ్ధతగా ఉన్న కార్యకర్తలు, ఓటర్లు, వైసిపి అసంతృప్తి నాయకులు టిడిపిలోకి చేరాలంటే వారిని కలుపుకుని వెళ్లాలని అన్నారు. కార్యకర్తలు మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సూరాడ మోహనరావు, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోతనపల్లి సాంబమూర్తి, అరసవల్లి ఉమామేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి కణితి సురేష్, దువ్వాడ హేమబాబు చౌదరి, శశిభుషణ, మరడ దుర్యోధన, సాంబమూర్తి, భాస్కరరావు, వెంకట్, భుజంగరావు, బాలరాజు, కృష్ణారావు పాల్గొన్నారు.

పలాస: టిడిపి హయాంలో రాష్ట్రాభివృద్ధి చెందిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. పలాసగీకాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని చినబడాంలో

వజ్రపుకొత్తూరు : మాట్లాడుతున్న శిరీష

గురువారం పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి ఇంటి బాట పట్టడం ఖాయమన్నారు. అనంతరం చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బి.నాగరాజు, సప్ప నవీన్, మార్పు షణ్ముఖరావు, డిక్కల రాజేంద్ర, గోనప చంద్రమౌళి, కొత్తపల్లి తిరుములరావు, బొడ్డేపల్లి వెంకట్, బలగ చిన్నారావు, గొజ్జా జగన్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘ పరిధిలో ఏడవ వార్డు చింతాడ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన బోర కుమారస్వామి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికకావడంతో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు తంగి మురళీమోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుతో కుమారస్వామిపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. చింతాడ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చారన్నారు. భౌతిక శాస్త్రంలో సైన్స్ ప్రాజెక్ట్‌ను జాతీయ స్థాయి వరకు తీసుకువెళ్లి ప్రత్యేక గుర్తింపు పొందిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దానేటి

కుమారస్వామిని సన్మానిస్తున్న పిఆర్‌టియు నాయకులు

కేశవరావు, రాష్ట్ర పిఆర్‌టియు గౌరవాధ్యక్షులు బైరి అప్పారావు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పప్పల రాజశేఖరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వడ్డాది గోపికృష్ణ, పట్టణ పిఆర్‌టియు అధ్యక్షుడు చిన్నబాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పోస్టర్లను అందజేస్తున్న నాయకులు

వైఫల్యాలను వివరించాలి

టెక్కలి : వైసిపి పాలనలో నిర్వీర్యమైన వ్యస్థల ద్వారా నష్టపోయిన విషయాలను ప్రజలకు వివరించి, వైసిపి వైఫల్యాలను ఎండగట్టాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి అన్నారు. మండలంలోని సింగుమహంతిపేట, పాతనౌపడ గ్రామాల్లో గురువారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి విధానాలే ప్రజా సంక్షేమానికి పునాదులని అన్నారు. సమావేశంలో మెండ దమయంతి, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి, మామిడి రాము, కోళ్ల లవకుమార్, ఇప్పిలి జగదీష్, పరపటి చిన్నయ్యరెడ్డి, పోలాకి షణ్ముఖరావు, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్‌చంద్, సోడిముడి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

శిరీష పరామర్శ

ప్రజాశక్తి- పలాస

మున్సిపాలిటీ పరిధిలో తాళభద్రకు చెందిన పాలిన ఆదినారాయణ అనారోగ్యంతో స్థానిక మల్లేశ్వరరావు ఆస్పత్రి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకొని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆమెతో పాటు టిడిపి నాయకులు

పరామర్శిస్తున్న శిరీష

లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, నర్సింహులు ఉన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం

ప్రజాశక్తి- ఆమదాలవలస

సైబర్ మోసాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కళాజాత బృందం ద్వారా అవగాహన కల్పించారు. గురువారం మండలంలో కలివరంలో ఆర్‌బిఐ పథకంలో భాగంగా యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో కళాజాత బృంద సభ్యులు కె.శంకరరావు, కె.రామారావు, ఎం.లక్ష్మి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై స్వయంశక్తి సంఘాల సభ్యులకు బ్యాంకు లావాదేవీలు, పథకాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఎవరైనా ఫోన్ చేసి అకౌంట్, ఎటిఎం వివరాలను అడిగితే అటువంటి వారికి సమాచారం ఇవ్వవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు ఎప్పుడు ఖాతాదారుల వివరాలను ఫోన్ చేసి తెలుసుకోరని తెలిపారు. ఎటిఎంలలో అపరిచితులకు కార్డును ఇచ్చి డబ్బులు విత్ డ్రా చేయించరాదన్నారు. రూపే ఎటిఎం కార్డుల ప్రయోజనాలను, బ్యాంకులో అమలవుతున్న ప్రధానమంత్రి

మహిళలకు అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ పథకాల వివరాలను క్షుణ్ణంగా వివరించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930, ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మెన్ 14448 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ సిసి ఎం.చంద్రరావు, విఒఎ టి. శ్యామల, సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్లు చిగురుపల్లి వెంకటేష్, రామారావు పాల్గొన్నారు.

గాజు గ్లాసులో టీ పంపిణీ

టెక్కలి : టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఎస్‌సి సెల్ విభాగం అధ్యక్షులు కూరాకుల యాదవ్ పార్టీ గుర్తు అయిన గాజు గ్లాస్‌లో టీ వేసి గురువారం పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గేట్ ఎదురుగా నున్న భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడారు. వైసిపి పాలనలో జరిగిన నష్టాల్ని వివరించారు. ఉచిత ఇసుక విధానం లోపభూయిష్టమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థితత్వంపై పోటీ చేస్తున్నామని వివరించారు.

గాజు గ్లాసులో టీ పంపిణీ చేస్తున్న యాదవ్

కార్యక్రమంలో మెట్ట అవినాష్, జి.వి.రాజు, చరణ్, కోటయ్య పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి తహశీల్దార్‌గా జి.సత్యనారాయణ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. మండలంలోని నరసాపురం సర్పంచ్ దుక్క భూషణ్‌రెడ్డి, పాలతలగాం సర్పంచ్ ప్రతినిధి నక్కిట్ల నరేష్, తోటాడ సర్పంచ్ ప్రతినిధి యర్నాగుల రామరాజు, మరువాడ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు సూరాడ జోగారావులు గురువారం

సన్మానిస్తున్న నాయకులు

మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు దుశ్శాలువ కప్పి సన్మానించారు.

పోస్టర్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రాన్ని దోచుకుంటున్న వైసిపి

పొందూరు: దోచుకో దాచుకో అంటూ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా తెలుగు యువత కార్యదర్శి లోలుగు వెంకట్ అన్నారు. మండలం లోలుగులో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ పోస్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చోళ్ల శ్రీనివాసరావు, లోలుగు సింహాద్రి నాయుడు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆర్‌బికె పరిశీలన

ఇచ్ఛాపురం: మండలంలోని బెలుల్పడ, రత్తకన్న గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలను వ్యవసాయ సంచాలకులు జగన్మోహనరావు గురువారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎలా ఉపయోగపడ్డాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. బెల్లుపడలో రబీ పంట సాగు గురించి అడిగి తెలుసుకున్నారు. నువ్వులు పంట దిగుబడి ఎలా పెంచాలని అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రబీ పంటలకు ఈ-క్రాప్ నమోదు

పరిశీలిస్తున్న జగన్మోహనరావు

తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. కేసుపురం ఆర్‌బికోల-90 బ్యాగ్స్, ఈదుపురంలో-150 బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని, అవసరమైనరైతులు వెళ్లి తెచ్చుకోవాలని సూచించారు.